# ప్రతిభకు పట్టం కట్టండి!

గ్రహించినది : అతీత్.




**కళాకారిణి పేరు : కుమారి. ఎమ్. అరుణ.**

ఈమె విశ్వభారతి విశ్వవిద్యాలయము, శాంతినికేతన్, పశ్చిమబెంగాల్ నుంచి **M.fine Art History -Museology** చేసారు. నేర్పు కలిగిన ఎంతోమందికి ఫైన్ఆర్ట్స్‌లో (చిత్రలేఖనము & శిల్పనిర్మాణములలో) ఉచితముగా తర్ఫీదునివ్వడం చేస్తూ, M.S.N. Murthy ఆర్ట్ సంస్థద్వారా సేవలనందించుచున్నారు. భారతదేశములోని వివిధ నగరములలో వార్షిక చిత్రకళాప్రదర్శనలు మరియు వస్తుకళాప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. వీరి శిక్షణలో ఎంతో మంది పిల్లలకు భారతదేశము, జపాన్, జర్మనీ, ఫిన్‌ల్యాండ్ మొదలైన దేశములలో అనేక బహుమతులు, ప్రశంసా పత్రములు లభించియున్నవి. అనేక ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగసంస్థలనుండి ప్రశంసలు పొందియున్నారు.

వీరు ప్రస్తుతము వెయ్యి గణేశుని రూపములను చిత్రీకరించుట ధ్యేయముగా పనిచేయుచున్నారు. ఈ రూపములు ప్రతి ఒక్కటీ మిగిలిన రూపములకు భిన్నముగా ఉండడము విశేషము. వీరి సృజనాత్మకతను ప్రస్తుతించడము మాటలతో సాధ్యముకాదు. వీరు ఈ గణేశుని రూపములను విశాఖపట్నములో ఒకచోట స్థిరముగా నెలకొల్పవలెనని అభిలషించుచున్నారు. గణేశుని చిత్రీకరించుటకు మరియు ప్రదర్శించుటకు కావలసిన సామాగ్రిని సమకూర్చుట కొఱకు మనవంతుగా వారికి చేయూతనందించడం ఆవశ్యకము. ఈ కార్యక్రమము నిర్వహించుటకు కావలసిన నిధులను విరాళములద్వారా సమకూర్చవలెనని సంఘమిత్ర ప్రయత్నము.

వికలాంగులచేత మరియు అనాధలచేత అరుణగారి పర్యవేక్షణలో తయారుచేయబడే ఈ బొమ్మలు నారతో (jute తో) చేయబడతాయి. దీనికి 1000 ఫ్రేములు, ఒకటీ రూ.100/- చొప్పున; 4000 చదరపు అడుగుల ప్రదర్శనా సామాగ్రి, చదరపు అడుగుకు రూ.40/- చొప్పున రూ.2,60,000/- అవసరమవుతుందని ప్రాథమిక అంచనా. వారి ప్రయత్నము విఘ్ననాధుని కృపవలన సఫలము కావలెనని సంఘమిత్ర ఆకాంక్షిస్తున్నది. విరాళములను సంఘమిత్ర చిరునామాకు పంపవచ్చు. రూ.10,000/- కంటే ఎక్కువ అందజేసిన వారి పేరు శాశ్వతముగా వారి గణేశగ్యాలరీలో పొందుపరచబడునని వారు తెలియజేసారు.

**- సుశ్రీ.**